ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :221 గురువారం జూన్ 4 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com


PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు




ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు! పరం పర దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్నచిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి..అధికారులదళారుల కుమ్మక్కుతో దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి..




తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం //సాధారణ సేవలకు కూడా లంచం తప్పదా? కార్యాలయానికి వచ్చే ప్రజల మాటల్లోమార్కెట్ విలువ ధ్రువపత్రం,ఎన్ కాంబరమెన్స్ సర్టిఫికేట్ (ఇసి సిసి),పేరు మార్పు,పత్రాల్లో చిన్నతప్పిదాల సరిదిద్దింపులకి ఎంతో కొంత ముట్ట చెప్పాలి.. ఆ సబ్ రిజిస్ట్రార్ కుఅన్నింటా 'చేతి'వాటమే.. ,?ఏ పని అయినా కొంత మొత్తాన్ని తప్పక ముట్టజెప్పాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు.

దస్త్రాన్ని బట్టి .10000 పది వేల రూపాయల నుండి .20000 ఇరవై వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని, కొంత క్లిష్టమైన రిజిస్ట్రేషన్లకు అయితే లక్షల్లో డబ్బులు అడుగుతున్న పరిస్థితి నెలకొన్నట్టు బాధితులు చెబుతున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దళారులకు అడ్డగా మారింది సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వారిదే హవా..,? కార్యాలయంలో దళారుల హవా అంతగా పెరిగిపోయి, వారు లేకుండా క్యూలైన్ కూడా కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దళారులే ఫైళ్లు తీసుకెళ్లి తెచ్చే పరిస్థితి ఉండడంతో, వారికి ఎవరూ అడ్డంకి చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది."ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే పై అధికారులు చూడరా? లేక వారికి కూడా వాటాలు ఉన్నాయా " అని అనుమానాలు వస్తున్నాయి . రోజుకో కొత్త ఆరోపణలు వినిపిస్తున్నా ఇప్పటివరకు విభాగం నుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది...ఆ సబ్ రిజిస్ట్రార్ పై తక్షణమే విచారణ, చేసి అక్రమాలకు తెరదించాలి ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రజలు కోరుకునేది ఒక్కటే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న లంచాలు, దళారుల ఆధిపత్యంపై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని. నిజమైన సేవ కోసం వచ్చే సాధారణ ప్రజలు ఇలాంటి దౌర్జన్యాలకు గురికావొద్దని వారు వేడుకుంటున్నారు.దళారులకు అడ్డాగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయండ ప్రజల సమస్యలపై సంబంధిత శాఖ ఎప్పుడు స్పందించనుంది? ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడ లేని విజిలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇకనైనా స్పందించి సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయం పైన తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానీకం అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



## ఓటర్ల జాబితాల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి నాగారం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు మరియు కాలనీ వాసులందరికీ నమస్కారం.మన కాలనీలలోని కొన్ని ఇళ్ల చిరునామాలపై సంబంధిత కుటుంబాలకు తెలియకుండా అనర్హంగా లేదా తప్పుగా ఓటర్లు నమోదై ఉండవచ్చనే అంశంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మీ ఇంటి చిరునామాపై నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించి, అక్కడ నివసించని వారి పేర్లు ఉన్నట్లయితే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత.ఈ నెలలో ప్రభుత్వం ా×= (ాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటరు వివరాలను ధృవీకరిస్తారు.ఆ సమయంలో మీ ఇంటి వివరాలను సక్రమంగా తెలియజేసి, ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దేందుకు పూర్తి సహకారం అందించాలని కోరుతున్నాము.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితాలు అత్యంత అవసరం. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి అధికారులకు సహకరించి, ఓటరు జాబితాల్లోని పొరపాట్లను సరిదిద్దే ప్రక్రియలో భాగస్వాములు కావాలి.మన కాలనీ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు మరియు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం మీ అందరి సహకారం ఎంతో అవసరం. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని హృదయపూర్వకంగా కోరుతున్నాము.

## వడగాల్పులతో వేల మరణాలు



**-ఉత్తరప్రదేశ్‌లో తీవ్ర ప్రభావం**
**-దేశవ్యాప్తంగా ఆందోళనకర పరిస్థితి**
**-ఎండల తీవ్రతపై హెచ్చరికలు**

లక్నో, జూన్ 3 (మన ప్రజాప్రతినిధి): దేశంలోని పలు రాష్ట్రాలను తీవ్ర వడగాల్పులు అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో ఎండల తీవ్రత కారణంగా పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. గత ఐదు రోజుల వ్యవధిలో రాష్ట్రంలో ఎనిమిది వేలకుపైగా మంది ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీంతో ఈ వేసవిలో అత్యధిక ప్రభావం ఎదుర్కొన్న రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచినట్లు తెలుస్తోంది. వడగాల్పుల ప్రభావం ఉత్తరప్రదేశ్‌కే పరిమితం కాకుండా బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలపై కూడా తీవ్రంగా పడింది. బీహార్‌లో మూడు వేల ఆరు వందలకు పైగా, మధ్యప్రదేశ్‌లో దాదాపు మూడు వేల మంది, రాజస్థాన్‌లో రెండువేల ఆరు వందలకు పైగా మరణాలు సంభవించి ఉండవచ్చని అధ్యయనం పేర్కొంది. ఈ గణాంకాలు ఎండల తీవ్రత ఎంత ప్రమాదకర స్థాయికి చేరుకుందో తెలియజేస్తున్నాయి.దేశవ్యాప్తంగా గత ఐదు రోజులలోనే దాదాపు ముప్పై వేల మంది వరకు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలు కలిసి దేశ జనాభాలో నలభై మూడు శాతం వాటాను మాత్రమే కలిగి ఉన్నప్పటికీ, వడగాల్పుల కారణంగా సంభవించిన మరణాల్లో అరవై శాతానికి పైగా ఈ రాష్ట్రాల్లోనే నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణ మార్పుల ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఈ పరిస్థితులకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు .ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. తగినంత నీరు తాగడం, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు అందిస్తున్నాయి. వడగాల్పుల తీవ్రత రానున్న రోజుల్లో కూడా కొనసాగవచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని అధికారులు సూచిస్తున్నారు. ఎండల ప్రభావాన్ని తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## తెలంగాణలో జనసేనకు చేరికలు

హైదరాబాద్, జూన్ 3 (మనప్రజాప్రతినిధి): జనసేన పార్టీ తెలంగాణ విస్తరణలో భాగంగా పలువురు ప్రముఖులు ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన నాయకులు పార్టీలో చేరారు.కొత్తగూడెంకు చెందిన డాక్టర్ గడల శ్రీనివాసరావు, పెద్దపల్లికి చెందిన గొట్టిముక్కల నరేష్ రెడ్డి, సరూర్‌నగర్‌కు చెందిన ప్రేమ్ గాంధీ జనసేన పార్టీలో చేరారు. అలాగే కరీంనగర్‌కు చెందిన అమ్రపెల్లి గంగాధర్, కోదాడకు చెందిన పర్వతం సైదా చారి కూడా పార్టీ కండువా కప్పుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన సాయి ఈశ్వర్ రెడ్డి, సిద్ధిపేటకు చెందిన కమ్మరి శ్రీను సైతం జనసేనలో చేరి పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. పవన్ కళ్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణలో జనసేనను బలోపేతం చేసే దిశగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజా సేవా దృక్పథం కలిగిన నాయకులు పార్టీలో చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని అన్నారు. తెలంగాణలో పార్టీ విస్తరణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని జనసేన నాయకులు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చేరికలతో తెలంగాణలో జనసేనకు మరింత బలం చేకూరుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రముఖులు పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

## హరీష్ రావు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నివాస కాలనీల సర్వే నెంబర్ల ను రిజిస్ట్రేషన్ కార్యాలయం నిషేధిత జాబితా నుంచి తొలగించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు.కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్, ఇందిరానగర్, సాయి నగర్, మీనాక్షి నగర్, మారుతి కాలనీ, టీచర్స్ కాలనీ, చర్లపల్లి బి.యన్.రెడ్డి నగర్ లకు చెందిన పలు సర్వే నెంబర్లను సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని, యు ఎల్ సి నుంచి పరిష్కారం చూపాలని కోరుతూ బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరినికలుసుకొని విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.కుషాయిగూడ, చర్లపల్లి పరిధి కాలనీలలో 40 ఏళ్ల క్రితం వందలాది కుటుంబాలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న, మరికొన్ని ఖాళీ స్థలాలకు చెందిన సర్వే నెంబర్లు కాప్రా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నిషేధిత జాబితాలో,యూ ఎల్ సి లో ఉన్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలెక్టర్ తో గుర్తు చేశారు.ఫలితంగా కూతురు పెళ్లి కోసం, పిల్లల చదువుల కోసం, అనారోగ్యం బారిన పడిన సమయంలో వైద్య ఖర్చులకోసం బ్యాంకుల నుంచి రుణాలు పొందడం కష్టతరంగా మారిందన్నారు.ఎల్ఆర్ఎస్ బిల్డింగ్ పర్మిషన్ ఉన్న ఇండ్లు,స్థలాలకు సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్లకు విలువ లేకపోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలెక్టర్ మన చౌదరి తో విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ , బిఆర్ఎస్ కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు జౌండ్ల ప్రభాకర్ రెడ్డి, బివి నరసింహారెడ్డి, పలుగుల మహేందర్, కాటేపల్లి శివారెడ్డి, బిక్షపతి , నాగూర్, వెంకటేశ్వర్ రావు, సుభాష్, బాలు, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం



**-ఇరవై ఒక్క మంది మృతి**
**-మంటల్లో చిక్కుకున్న విదేశీయులు**
**-సహాయక చర్యలు కొనసాగింపు**

న్యూఢిల్లీ, జూన్ 3 (మనప్రజాప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్ ప్రాంతంలో ఉన్న ఓ భవనంలో చెలరేగిన మంటల కారణంగా కనీసం ఇరవై ఒక్క మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో విదేశీ పౌరులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాలవీయ నగర్ ప్రాంతంలోని భవనం దిగువ అంతస్తులో ఉన్న భోజనశాలలో ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. అక్కడ ప్రారంభమైన మంటలు వేగంగా పై అంతస్తులకు వ్యాపించాయి. భవనంలో బస చేస్తున్న వారు ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగతో చిక్కుకుపోయారు. ప్రమాదం సంభవించిన సమయంలో పలువురు నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది.మంటల తీవ్రత పెరగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు పై అంతస్తుల నుంచి కిందకు దూకారు. స్థానికులు వెంటనే స్పందించి రహదారిపై పరుపులు ఏర్పాటు చేసి వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎనిమిది అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర బృందాలు కలిసి నలభై మందికి పైగా బాధితులను రక్షించి సమీప ఆసుపత్రులకు తరలించాయి. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ భవనం విదేశాల నుంచి వైద్య చికిత్సల కోసం వచ్చిన వారు ఎక్కువగా బస చేసే కేంద్రంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఆఫ్రికా, మధ్య ఆసియా దేశాలకు చెందిన పలువురు అక్కడ నివసిస్తున్నట్లు వెల్లడైంది. మృతుల్లో కూడా విదేశీయులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం వెలువడింది. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. భోజనశాలలోనే మంటలు ప్రారంభమై ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.



# ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు ఎందుకు విడుదల చేయడం లేదు




## సంక్షేమ పథకాలకు వేల కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వానికి..... ఫీజు రియంబర్స్ మెంట్ కు నిధులు లేవా పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియాబర్స్మెంట్కు నిధులు లేవా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటి ప్రశ్న

హుజూర్నగర్(మనప్రజాప్రతినిధిదినపత్రిక) సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ ఆర్డీవోకు ఫీజు రియంబర్స్ నిధులు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి మరియు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ.... సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసే రాష్ట్ర ప్రభుత్వానికి పేద మధ్యతరగతి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం దారుణమని రాష్ట్రంలోని బీసీ హక్కుల సాధన సమితి మరియు బీసీ సంక్షేమ సంఘం తో పాటు అనేక బీసీ ఉద్యమ సంఘాలు ప్రభుత్వాన్ని అనేక విధాలుగా కోరినప్పటికీ ప్రభుత్వ స్పందన లేకపోవడం విచారకరమని గతంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే తప్ప అమలు చేయలేకపోయారని ఇప్పటికే రాష్ట్రంలో అనేక కాలేజీలు మూతపడ్డాయని మరికొన్ని కాలేజీలో మూతపడే ప్రమాదం అంచున ఉన్నాయని ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులే ఎవరి ఫీజులు వారు భరించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని తద్వారా పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉన్నదని ఇది రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకారమేనా అని వారు ప్రశ్నించారు ఎన్నికల సందర్భంగా విద్యార్థినులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు అందిస్తామని, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు బకాయిలు లేకుండా చేస్తామని విద్యను ప్రోత్సహిస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇవాళ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కాలేజీలు మూతపడే పరిస్థితి దాపురించిందని ఇందుకు ముఖ్యమంత్రిగా నే కాకుండా విద్యాశాఖ మంత్రిగ కూడా బాధ్యతలు వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలని వారు అన్నారు, నేరేడుచర్ల పాలకీడు మండలాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రాములు ఇందిరమ్మ లలిత కంబాల శ్రీనివాస్ చిలక రాజు శ్రీను నవ్య యల్లావుల రమేష్ అజ్మీర చందు కొమర్రాజు వెంకట్ మేకల సైదయ్య సోమగాని కృష్ణ నగేష్ రాథోడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ శంకర్ నాయక్ పరికె భరత్,,సైదా మోదాల గోవిందు రాళ్ల బండి రామారావు సంగిశెట్టి వెంకటేశ్వర్లు జక్కుల రమణ రవి మంగయ్య పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గో టూ విలేజ్ బ్యాక్



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక)బుధవారం రోజున అరబండి ఓంకారం భవన్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధా సంఘాల గో టు విలేజ్ కార్యక్రమం విజయవంతం చేయు సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షత జరగగా ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని గోటు విలేజ్ కార్యక్రమం విజయవంతం చేయడంలో ఎంఎస్ఎఫ్ ఎం వై ఎస్ బలోపేతం చేయాలన్నారు అన్ని గ్రామ కమిటీలు ఏర్పాటు అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మలు ఏర్పాటు చేయాలి జెండా పండుగ ఘనంగా జరపాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు మచ్చ శీను మాదిగ గ్రామ శాఖ అధ్యక్షులు మిడతపల్లి శ్రీనివాస్ మాదిగ పెదపంగ కరుణాకర్ మాదిగ ఆర్ఎస్ శ్రీకాంత్ మాదిగ టౌన్ నాయకులు ఇంజమూరి వెంకన్న మాదిగ మాతంగి సతీష్ మాదిగ పాల్గొన్నారు

# వడ్లు కొనుగోలు చేయాలని రోడ్డుపై బైఠాయించిన రైతులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, దూలిమిట్ట ,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా, దూలిమిట్ట మండలం, బైరాన్పల్లి గ్రామంలో వడ్లు పండించి,కష్టపడి పంట కోసిన రైతులు తమ హక్కుల కోసం రోడ్డుపైకి వచ్చారు.కానీ ఈ నిరసన ఒక సాధారణ ధర్నా కాదు ఇది రైతు సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి సారించడానికి ఒక మంచి మేల్కొలుపు.బైరాన్పల్లి గ్రామస్తులు, మహిళలు, యువకులు అందరూ ఏకమై రోడ్డు పైన నిలబడి “వడ్లు కొనుగోలు చేయాలి,రైతు ఆదాయం కాపాడాలి“ అని నినాదాలు చేశారు.వారి ఈ ఐక్యత చూసి చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా మద్దతు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంతో స్థానిక అధికారులు తక్షణం స్పందించి,బైరాన్పల్లి మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు,మెషిన్లు అందుబాటులోకి తీసుకురావాలని రైతుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని,వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా పంట మా రక్తం చెమటతో పండింది. ప్రభుత్వం మా బాధలు అర్థం చేసుకుని స్పందించి త్వరగా కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఇక ముందు ఎలాంటి జాప్యాలు ఉండకూడదు అని,రైతు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు.బైరాన్పల్లి రైతులకు మద్దతుగా గ్రామ సర్పంచ్ బర్మా రాజ మల్లయ్య,మరియు ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు,అందరు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి కన్నెర్ర జేస్తే రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం...




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది అని మాజీ సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి ఫిరోజ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మండలంలోని ఇరవై ఆరు గ్రామ పంచాయతీల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిరెండునెలలుగడుస్తున్నప్పటికీ,ఇంతవరకు ధాన్యాన్ని పూర్తిస్థాయిలో సేకరించకపోవడం దారుణమన్నారు. ఐకెపి,పిఎసిఎస్ కేంద్రాలు,కల్లాల్లో ధాన్యం రాశులు కొండల్లా పేరుకుపోయి ఉన్నా పాలకులు,అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.తెలంగాణ రైతాంగం ధాన్యం అమ్ముకోలేక అల్లాడుతుంటే,వారి బాధలను తీర్చాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆంధ్రా పెత్తందారుల విగ్రహాల ఓపెనింగ్కు వెళ్లడం సిగ్గుచేటు.అన్నదాతల కష్టాల కంటే సీఎంకు అవే ఎక్కువయ్యాయా అన్నారు.మరో వైపు వర్షాకాలం ముంచుకొస్తుండటంతో కల్లాల్లోని ధాన్యం ఎక్కడ తడిసి ముద్దవుతుందోనని రైతులు రాత్రి పగలు కంటిమీద కునుకు లేకుండా కాపలా కాస్తున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి కన్నెర్ర జేస్తే రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని,తక్షణమే ప్రభుత్వం చలించి యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముసిని రాజు గౌడ్,జూకంటి కిష్టయ్య, మహమ్మద్ షబ్బీర్,జూల నరసింహ,ఆరె సతీష్ గౌడ్,గడ్డం అచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు ఎందుకు విడుదల చేయడం లేదు



మనప్రజాప్రతినిధి. అక్బర్ పేట్ భూంపల్లి మండల్దుబ్బాక నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా.: సంక్షేమ పథకాలకు వేల కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వానికి..... ఫీజు రియంబర్స్ మెంట్ కు నిధులు లేవా.. పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియాబర్స్మెంట్కు నిధులు లేవా.. తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు సిద్దిపేట జిల్లా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పంజలా కవిత శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటి ప్రశ్న.సిద్దిపేట జిల్లా ఫీజు రియంబర్స్ నిధులు చేయాలని డిమాండ్ చేస్తూ పంజలా కవిత శ్రీనివాసగౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసే రాష్ట్ర ప్రభుత్వానికి పేద మధ్యతరగతి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం దారుణమని రాష్ట్రంలోని బీసీ హక్కుల సాధన సమితి మరియు బీసీ సంక్షేమ సంఘం తో పాటు అనేక బీసీ ఉద్యమ సంఘాలు ప్రభుత్వాన్ని అనేక విధాలుగా కోరినప్పటికీ ప్రభుత్వ స్పందన లేకపోవడం విచారకరమని గతంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే తప్ప అమలు చేయలేకపోయారని ఇప్పటికే రాష్ట్రంలో అనేక కాలేజీలు మూతపడ్డాయని మరికొన్ని కాలేజీలో మూతపడే ప్రమాదం అంచున ఉన్నాయని ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులే ఎవరి ఫీజులు వారు భరించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని తద్వారా పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉన్నదని ఇది రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకారమేనా అని వారు ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా విద్యార్థినులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు అందిస్తామని, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు బకాయిలు లేకుండా చేస్తామని విద్యను ప్రోత్సహిస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇవాళ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కాలేజీలు మూతపడే పరిస్థితి దాపురించిందని ఇందుకు ముఖ్యమంత్రిగా నే కాకుండా విద్యాశాఖ మంత్రిగా కూడా బాధ్యతలు వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలని వారు అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఆల్మాస్ పూర్ సర్పంచ్ మీరపురం పద్మమల్లేశం, ఉపసర్పంచ్ చంద్రం,మండల నర్సిములు,చిక్కుడు అంజయ్య, గోరిమిండ్ల మహేష్,వంగ నర్సింహారెడ్డి. రెడ్డిపల్లి జయరాములు,పి మహీందర్,మోహన్ రెడ్డి, రాజిరెడ్డి. పర్శములు,తదితరులు పాల్గొన్నారు.

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

గురువారం జూన్ 4 2026



## మూడవరోజు ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్లో మెడికల్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించడం జరిగింది



సదాశివపేట టౌన్ రిపోర్టర్ జూన్ 3 ( మన ప్రజాప్రతినిధి ):వాలంటీర్స్ సివిల్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ లో భాగంగా మూడవరోజు ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్లో మెడికల్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో PHC ఆత్మకూరు నుండి డాక్టర్ సల్మా ఖాతున్ మెడికల్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పిస్తూ సిపిఆర్ గురించి వాలంటీర్స్ అందరూ డెమో చేపించడం జరిగింది , ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బిక్షపతి ఎంఆర్ఎఫ్ తరఫున పట్నాయక్ పటేల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది. వాలంటీర్స్ అందరూ సివిల్ డిఫెన్స్ వారియర్ వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. వాలంటీర్స్ అందరూ భవిష్యత్తులో జరగబోయే విపత్తులను ఎదుర్కోవడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈరోజుతో ఈ సివిల్ డిఫెన్స్ వాలంటరీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సక్సెస్ ఫుల్ గా ముగించడం జరిగింది.

## పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై మాట్లాడటం జరిగింది



సదాశివపేట టౌన్ రిపోర్టర్ జూన్ 3 (మన ప్రజాప్రతినిధి):కొత్త కమిటీలు మరియు కార్యకర్తల సమస్యలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమానికి కొత్తగా నిర్మించబడ్డ ఇంచార్జ్ తపాజి అనంత కిషన్ రావడం జరిగింది వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై మాట్లాడడం జరిగింది అనంతరం పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఇది కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ శ్రీహరి బ్లాక్ ప్రెసిడెంట్ సిద్దన్న పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం కౌన్సిలర్ శంకర్ గౌడ్ అరుణ్ నర్సింలు మాజీ బీసీ రాష్ట్ర డైరెక్టర్ పట్నం సుభాష్ మైనార్టీ నాయకులు వసీం చోటు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు డైరెక్టర్లు కోఆప్షన్లు మహిళా నాయకులు వివిధ అనుబంధ సంస్థ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గబ్బిలాల పేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:జేఏసీ ఆధ్వర్యంలో విజయవంతమైన మానవహారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉ|| 9 గుంటల నుండి 10:30 వరకు గబ్బిలాల పేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని జేఏసి ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలతో మానవ హారం జరిగింది. ఈకార్యక్రమానికిజేఏసి కన్వీనర్ తోటపల్లి శంకర్ సిపిఐ అధ్యక్షతన జరుగగా. జేఏసీ కో కన్వీనర్ మాజీ ఉప సర్పంచ్ రావల్ కోర్ నర్సింహాగౌడ్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గడ్డం సదానందం,సిపిఐ దర్శణం యాద గిరి,సిపిఎం శివన్నారాయణ,ఐ ఎఫ్ టీయు షేక్ శావాలి,చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి,ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ కాలేషా. పౌరస్పందన వేధిక సురేష్ కుమార్,టియుసిఐవి ప్రవీణ్,ఐఎఫ్ టియు శివబాబు,ఐఎఫ్ టి యు,పివోడబ్లూ లక్ష్మి బాయి,స్వరూపక్క సావిత్రి,సునీత,జయసుధ,మంజుల తదితరులు పాల్గొని ప్రసంగించారు. వాస్తవానికీ గబ్బిలాల పేట చుట్టు రాజీవ్ ఇందిరా నగర్,శాంతి నగర్,రాజీవ్ గాంది నగర్,జయశంకర్ నగర్,కేసిఆర్ నగర్,పాత గబ్బి లాలపేట లలో వందలాది మంది విద్యార్థులు ఉన్నారు. కానీ అక్కడ ప్రభుత్వ పాఠశాల లేదు. కేవలం రెండు గదులతోనే నిర్వహిస్తున్నా అక్కడ ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా కలెక్టర్ ఒక స్థలాన్ని ఏర్పాటు చేయగా స్థానికులు కొందరు తమ భూములని కోర్టుకు వెళ్ళి అడ్డు తగులుతుండటం మంచి పద్దతి కాదని అన్నారు. రాజు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కొదవా అన్నట్లు ప్రభుత్వం మీన వేశాలు లెక్కించకుండా వెంటనే ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయవచ్చు కదా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని విమర్శించారు. వెంటనే స్థలాన్ని కేటాయించి గబ్బిలాలా పేటలోనే పాఠశాలను ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమేరకు ప్రస్థుతానికి పై బస్తీలలో వేలాదిమందితో సంతకాలను సేకరించామని,వచ్చే వారంలో స్థానిక ప్రజా ప్రతినిదులను,జిల్లా యంత్రాంగాన్ని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని,జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని,ప్రభుత్వం సకాలంలో స్పందించని యెడల సాధించు కునేంతవరకు పెద్ద యెత్తున పోరాటం చేస్తామని వెళ్ళడించారు.

## మెదక్ గురుకుల కళాశాలలో ఫుడ్ సేఫ్టీపై ఓరియంటేషన్ కార్యక్రమం



మన ప్రజ ప్రతినిధి తెలుసు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 03:ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని తెలంగాణ గురుకుల మైనారిటీ విద్యాసంస్థల, పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ వార్డెన్లు, కిచెన్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ అంశంపై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మెదక్ గర్ల్స్-1 కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వదీప్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ డాక్టర్ రాజ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఆహార భద్రతకు సంబంధించిన పలు అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ప్రొజెక్టర్ సాయంతో ఆహార తయారీలో పాటించాల్సిన పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాలు, బియ్యం నిల్వ చేసే విధానం, ఆహార నాణ్యతను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను చిత్రాల ద్వారా వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడంలో డిప్యూటీ వార్డెన్లు, కిచెన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో ఆహార నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎల్‌సీ డి. బహుమతి, విజిలెన్స్ అధికారులు గౌస్ పాషా, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆతిథ్యం వహించిన మెదక్ గర్ల్స్-1 ప్రిన్సిపాల్ ఆర్. సురేఖ పాల్గొన్న అధికారులను, శిక్షకులను అభినందించారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాసంస్థల నుంచి దాదాపు 136 మంది డిప్యూటీ వార్డెన్లు, కిచెన్ సిబ్బంది ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని ఫుడ్ సేఫ్టీపై అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. సురేఖ ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.

## పేదలకు వైద్యం అందించడమే నా ప్రధాన లక్ష్యం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధ వారం జనగామ పట్టణంతో పాటు జనగామ రూరల్, బచ్చన్నపేట,నర్మేట, తరిగొప్పుల,మండలాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం పన్నెండు లక్షల ముప్పై నాలుగు వేల విలువైన ముప్పై ఏడు,సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు ఎదురైనా ముందుగా ప్రభుత్వ ఆసు పత్రులను ఆశ్రయించాలని ప్రజలకు సూచించారు. అవసరమైతే నీలిమ హాస్పిటల్ సేవలను కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎక్కడా లేని విధంగా జనగామ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్నాం. ప్రభుత్వం ప్రస్తుతం అరవై వేల వరకు మాత్రమే పరిమితి పెట్టి ఇస్తున్నా, ఒక్క కేసు కూడా రిజెక్ట్ కాకుండా చూసుకుంటున్నాం. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క సీఎంఆర్ఎఫ్ దర ఖాస్తు కూడా తిరస్కరణకు గురికాకుండా చర్యలు తీసుకున్నాం. జనగామ నియోజకవర్గ ప్రజలకు వైద్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నదే నా లక్ష్యం. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ సదుపాయం కోసం మంత్రిని తీసుకొచ్చి ప్రారంభించాం. ఆసుపత్రులను పలుమార్లు సందర్శించి సిబ్బంది కొరతపై చర్చించి అవసరమైన సిబ్బందిని నియమించాం. చేర్యాల,జనగామ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు నీలిమ హాస్పిటల్‌లో రోజుకు సుమారు మూడు వందల మందికి ఉచిత వైద్యం అందిస్తున్నాం. జనగామ బిడ్డలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా వైద్య సేవలు అందిస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రెండున్నర సంవత్సరాల్లో కార్యక్ర మాలు అమలు చేస్తున్నాం. వచ్చే రెండున్నర సంవత్సరాల్లో కూడా ఇదే విధంగా సేవలు కొనసా గిస్తానని హామీ ఇస్తున్నాను.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ అధ్యక్షులుగా జమాల్ పూర్ నవీన్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :బాలాజీనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నేడు ఊరి పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో దేవాలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ జమాల్‌పూర్ నవీన్ ని ఆలయ కమిటీ అధ్యక్షునిగా, శ్రీ దేశపతిని శ్రీనివాస్ ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శికి సమావేశంలో పాల్గొన్న ఊరి పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో దేవాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గౌరవ సలహా దారులు గా కరింగుల శంకర్ గౌడ్,కరింగుల రాజు గౌడ్, ఏళ్లగొని అశోక్ గౌడ్, బి రాజేశం గుప్తా, నర్సింగ్ రావు ముదిరాజ్, సంతోష్ గుప్తా, పి. మల్లేశం గౌడ్,అలయా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి,ఓం ప్రకాష్, నర్సింహ, సందీప్ ముదిరాజ్, బాబ్జీ,రాకేష్, నవీన్, కురుమ గాయత్రీ,సంతోష్,చందు, కరుణాకర్, రజినీకాంత్, వెంకటేష్.